

లోక్‌అదాలత్‌లో 2,740 కేసులు రాజీ

వికారాబాద్,సెప్టెంబర్ 28: లోక్‌అదాలత్ కేసులు పరిష్కారంతో ఇరువర్గాలు విజయం సాధించినట్లేనని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సున్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ లోక్‌అదాలత్‌లో పలు కేసులను రాజీ కుదిర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా మెత్తం 2,740 కేసులు రాజీ అయ్యాయన్నారు. రాజీమార్గమే రాజమార్గమన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి: కలెక్టర్

వికారాబాద్, సెప్టెంబరు 28 : రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తగు జాగ్రత్త చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో రోడ్డు భద్రత కమిటీ జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జాతీయ రహదారులపై అధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు, రవాణా, జాతీయ రమదారులు తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రమాదాల నివారణకు అన్నిశాఖలను భాగస్వామ్యం చేస్తూ కమిటీ వేయాలని సూచించారు. ఈ కమిటీల ఆధ్వర్యంలో ప్రమాద స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తీసుకోవాల్సినజాగ్రత్తలపై నివేదికలను సమర్పించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో మరణించిన బాధిత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని సూచించారు. పరిగి, కొడంగల్, పోలీస్, రవాణా, జాతీయ రహదారుల అధికారులు సంయుక్తంగా ప్రమాదకర స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ. ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా డ్రంకెన్‌డ్రైవ్, హెల్మెంట్ ధరించని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చర్యలు చేపట్టడం జరుగుతుందనిఅన్నారు. సమావేశంలో తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి, పంచాయతీ ఈఈ ఉమేష్, ఆర్‌అండ్‌బీ ఇన్‌చార్జి ఈఈ శ్రీధర్ రెడ్డి, తాండూరు, వికారాబాద్, కొడంగల్, పరిగి డీఎస్పీలు, ఎక్సైజ్ శాఖ అధికారులు మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్



రక్తం మరిగిన రహదారి

ఇది బీజాపూర్ హైవే కథ..

బీజాపూర్ హైవే (163) రక్తానికి మరిగింది. ప్రతీరోజూ ఆ రోడ్డుపై నెత్తురు పారుతోంది. ఎక్కడ చూసినా గుంతలే దర్శనమిస్తున్నాయి. ఇరుకు రోడ్లు, మూల మలుపుల్లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. టర్నింగ్‌ల వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించడం లేదు. దీంతో ప్రమాదాల సంఖ్య భారీగా ఉంటుంది. దీనికి తోడు లోతైన గుంతలు ఉండడంతో వాహనాలను డ్రైవర్లు కంట్రోల్ చేయలేకపోతున్నారు. భారీగా ప్రమాదాలు జరుగుతుండడంతో ఈ రోడ్డును 'ఆంధ్రజ్యోతి' విలేకరుల బృందం శనివారం విజిట్ చేసింది. రంగారెడ్డి జిల్లా పరిధిలోని తెలంగాణ పోలీస్ అకాడమీ జంక్షన్ నుంచి వికారాబాద్ జిల్లా పూడూరు మండలం మన్నెగూడ వరకు రోడ్డుపై ఎన్ని ప్రమాదకర గుంతలున్నాయి.. ఎన్ని డేంజర్ స్పాట్లు ఉన్నాయి. ఇరుకు రోడ్లపై వాహనాల రద్దీ ఎలా ఉంది. మూడేళ్లలో ఎన్ని ప్రమాదాలు జరిగాయి. ప్రాణనష్టం ఎంత జరిగిందన్న వివరాలను సేకరించింది. రోడ్డుపై గోతులు ఎంత వెడల్పు.. ఎంత లోతులో ఉన్నాయన్న కొలతలను కూడా తీసుకుంది. ఈ రహదారి విస్తరణ పనులు చేపట్టేందుకు కేంద్ర మంత్రి గడ్కరీ 29 నెలల క్రితం శంకుస్థాపన చేసినా పనులు ఏ మాత్రం ముందుకు సాగడం లేదు. దీంతో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి విజిట్

మృత్యుకుహరంగా 163 నంబర్ జాతీయ రహదారి

- నిత్యం జరుగుతున్న ప్రమాదాలు
- గాల్లో కలుస్తున్న ప్రాణాలు, వీధిన పడుతున్న కుటుంబాలు
- సింగిల్ రోడ్డుతోనే చిక్కులు.. మలుపులతోనే మరణాలు
- రోడ్డు విస్తరణకు కేంద్రమంత్రి గడ్కరీ శంకుస్థాపన
- 29 నెలలు దాటినా సర్వేలు, భూసేకరణలకే పరిమితం

రంగారెడ్డి అర్బన్/ మొయినాబాద్/చేవెళ్ల (ఆంధ్రజ్యోతి), సెప్టెంబరు 28 : అది బీజాపూర్ హైవే. ఈరోడ్డు నంబర్ 163. ఇది హైదరాబాద్ నుంచి కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్ వరకు వెళ్తుంది. రహదారి పొడవు 365 కి.మీ. అందులో మన్నెగూడ వరకు 46కి.మీ సింగిల్‌రోడ్డు. మన్నెగూడ నుంచి బీజాపూర్ వరకు డబుల్‌రోడ్డు. దీంతో ఆ ప్రాంతంలో పెద్దగా సమస్యలు ఎదురుకావడం లేదు. ఈ రహదారి హైదరాబాద్ నుంచి రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల గుండా కొడంగల్ నియోజకవర్గం దాటి కర్ణాటక రాష్ట్రంలోని రిపోన్‌పల్లికి వెళ్తుంది. అక్కడ నుంచి బీజాపూర్ వరకు వెళ్తుంది. అయితే, తెలంగాణ పోలీస్ అకాడమీ జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు మాత్రం ప్రమాదాల సంఖ్య భారీగా ఉంటోంది. ఈ జాతీయ రహదారిపై అడుగుకో గుంత.. గజానికో గొయ్యి ఏర్పడటంతో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని

మిగతా 7వ పేజీలో...



మొయినాబాద్‌లోని తాజ్ హోటల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు (ఫైల్)

రహదారి వివరాలు

దూరం	46 కి.మీ
గుంతలు	290
పెద్ద గుంతలు	25
చిన్నవి	265
మూల మలుపులు	66
డేంజర్ స్పాట్లు	19

మూడేళ్లలో జరిగిన రోడ్డు ప్రమాదాల వివరాలు	2024	2023	2022	మొత్తం
రోడ్డు ప్రమాదాలు	94	101	172	367
మృతులు	35	55	47	137
క్షతగాత్రులు	80	102	170	352



మొయినాబాద్ మండల పరిధిలోని గ్రీన్‌ఫీల్డ్ వద్ద మూలమలుపు





చేవెళ్ల మండల కేంద్రంలో హైవే రోడ్డుపై ప్రమాదకరంగా గుంతలు

అటవీ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేపట్టాలి



కోట్‌పల్లి ప్రాజెక్టు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పీసీసీఎఫ్ సువర్ణ

వికారాబాద్/ధారూరు, సెప్టెంబరు 28: అనంతగిరిలో ఎకోటూరిజం అభివృద్ధి పనులు చేపట్టాలని ఫారెస్ట్ ప్రిన్సిపల్‌చీఫ్ కన్జర్వేటర్ డాక్టర్ సువర్ణ తెలిపారు. డీఎఫ్‌వో జ్ఞానేశ్వర్‌తో కలిసి శనివారం అనంతగిరితో పాటు పరిగి రేంజ్‌లోని జాఫర్‌పల్లి అర్బన్‌ఫారెస్ట్, కోట్‌పల్లి రిజర్వాయర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులకు నగరవన యోజన కింద మరిన్నిఅభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. నాగసమందర్ రిజర్వ్ ఫారెస్టులోని రుద్రారం సెక్షన్‌లో అటవీ ప్రాంతం, చింతకుంట ఫారెస్టులో నర్సరీని పరిశీలించారు. కోట్‌పల్లి ప్రాజెక్టు ప్రాంతంలో పర్యాటకుల కోసం చేపట్టవలసిన అభివృద్ధిపనుల ప్రణాళికను చేయాలని ఆదేశించారు. అనంతరం కోట్‌పల్లి ప్రాజెక్టులో ఆమె బోటింగ్ చేశారు. కార్యక్రమంలో శ్యాంకుమార్, రాజేందర్, ప్రతిమ, అరుణ పాల్గొన్నారు.

వైభవంగా జిల్లా స్థాయి యువజనోత్సవాలు

మేడ్చల్ సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను-2025 అదనపు కలెక్టర్ రాధికాగుప్తా కలెక్టరేట్‌లో ప్రారంభించారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, డిగ్రీ కాలేజీల నుంచి 630 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫోక్ డ్యాన్స్, లోక్‌సాంగ్, ఫోక్ సాంగ్స్ సోలో, పెయింటింగ్, ఎస్సే రైటింగ్, పోయెట్రీ, ఎలక్ట్రీషియన్, హ్యాండీ క్రాఫ్ట్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్స్ అందజేశారు. మొదటి, రన్నర్స్‌ను రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా



6,71,940


వికారాబాద్ జిల్లాలో గ్రామీణ ఓటర్లు

- పురుషులు 3,32,038., మహిళలు 3,39,885
- జిల్లాలో మహిళా ఓటర్లదే ఆధిక్యం
- కులకచర్ల మండలంలో అత్యధికం.. బంట్వారం మండలంలో అత్యల్ప ఓటర్లు
- తుది జాబితా ప్రకటించిన అధికారులు

వికారాబాద్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన ఓటర్ల తుది జాబితా ప్రకటించారు. వికారాబాద్ జిల్లాలో 6,71,940 మంది గ్రామీణ ఓటర్లు ఉండగా, వారిలో 3,32,038 మంది పురుషులు, 3,39,885 మంది మహిళలు, 17మంది ఇతర ఓటర్లు ఉన్నారు. జిల్లాలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 7,847 మంది అధికంగా ఉన్నారు. ఈనెల 13వ తేదీన జిల్లాలోని 585 గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ముసాయిదా ఓటరు జాబితాలను విడుదల చేసిన విషయం తెలిసిందే. జాబితాలో మార్పులు, చేర్పులతో పాటు చోటు చేసుకున్న తప్పులను సరిచేసేందుకు ఈనెల 21వ తేదీ వరకు అవకాశం కల్పించారు. వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి, మార్పులు, చేర్పుల ప్రక్రియ పూర్తి చేసి శనివారం గ్రామీణ ఓటర్ల తుది జాబితా ప్రకటించారు. జిల్లాలో అత్యధికంగా కులకచర్ల మండలంలో 49212 మంది ఓటర్లు ఉండగా, తక్కువగా బంట్వారం మండలంలో 17278 మంది ఓటర్లు ఉన్నారు. ఈ ఓటర్లతోనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. గత ఎన్నికల్లో జిల్లాలో 565 పంచాయతీలకు ఎన్నికలు జరగగా, నారాయణపూర్ పంచాయతీకి ఎన్నికలు జరగలేదు. ఈసారి కొత్తగా మరో 19 పంచాయతీలు ఏర్పాటయ్యాయి. దీంతో జిల్లాలో పంచాయతీల సంఖ్య 585కు పెరిగింది. అయితే జిల్లాలో 20 మండలాలు కొనసాగుతుండగా, 18 పాత మండలాలుగానే ఓటర్ల జాబితా రూపొందించారు. కొత్తగా ఏర్పాటైన చౌడాపూర్, దుద్యాల మండలాల ఓటర్లను ప్రత్యేకంగా గుర్తించలేదు. కాగా, దోమ, దౌల్తాబాద్, కులకచర్ల, మర్పల్లి, నవాబ్‌పేట, పూడూరు మండలాల్లో మినహా ఇతర 12 మండలాల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లు అధికంగా ఉండడం విశేషం.

5 ఏళ్లలో పెరిగిన 1.03 లక్షల మంది ఓటర్లు

ఐదేళ్లలో జిల్లాలో 1,03,032 మంది ఓటర్లు పెరిగారు. 2019లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో జిల్లాలో 5,68,908 మంది గ్రామీణ ఓటర్లు ఉండగా, ప్రకటించిన తుది ఓటర్ల జాబితా ప్రకారం 671940 మందికి ఓటర్లు పెరిగారు. ఐదేళ్ల కిందట 2,87,202 మంది పురుష ఓటర్లు ఉండగా, ఇప్పుడు 332038 మంది ఓటర్లకు పెరిగారు. 2,81,706 మంది మహిళలు ఉండగా, తుది ఓటర్ల జాబితా ప్రకారం 339885 మందికి పెరిగారు. ఇతర ఓటర్లు 17 మంది ఉన్నారు. గత పంచాయతీ ఎన్నికలతో పోలిస్తే జిల్లాలో పురుష ఓటర్లు 44,836 మంది, మహిళా ఓటర్లు 58,179 మంది పెరిగారు.అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు ముగియడంతో పట్టణ ప్రాంతాల్లో నమోదైన కొందరు ఓటర్లు తమ ఓటు హక్కును తమ స్వగ్రామాల్లో నమోదు చేసుకున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలుగా ఆయా పార్టీల నేతలు, ఆశావహులు తమ స్వగ్రామాల్లో ఓటర్లుగా నమోదు చేసుకోవడంతో గ్రామీణ ఓటర్ల సంఖ్య పెరిగినట్లు చెబుతున్నారు.



సౌర విద్యుత్‌ను ప్రోత్సహించాలి

కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి

కొండారెడ్డిపల్లిలో రూఫ్‌టాప్ సోలార్ సర్వే పరిశీలన



విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తిరుపతిరెడ్డి

కొడంగల్/దౌల్తాబాద్, సెప్టెంబరు 28: కొడంగల్ మున్సిపల్ పరిధి కొండారెడ్డిపల్లిలో మోడల్‌గా రూఫ్‌టాప్ సోలార్ సర్వే చేపట్టారు. ఈ గ్రామాన్ని పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా ఎంపిక చేశారు. అందులో భాగంగా శనివారం సంబంధిత అధికారులు ఎస్‌ఈ ఆనంద్, ఎస్‌సీ సంజీవరెడ్డి, అనిల్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ కొడంగల్ నియోజకరవ్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ సర్వే పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటుతో వినియోగదారులను సౌర విద్యుత్ వినియోగం వైపు ప్రోత్సహించాలని తెలిపారు. గ్రామంలోని 192మంది ఇళ్లకు, 39 బోర్లకు సైతం సోలార్ విద్యుత్ సరఫరా అందుతుందన్నారు. కాగా, తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడినా అధికారులు స్పందించకపోవడంపై తిరుపతిరెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత ఏఈ, అధికారులు ఫోన్ చేసినా స్పందించకపోవడంపై మండిపడ్డారు. విధి నిర్వహణలో మార్పురావాలని, లేని పక్షంలో ఇతర ప్రాంతాలకు వెళ్లాలన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ పున నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. ఆలయ నిర్మాణం, మినీ ఫంక్షన్‌హాల్, భక్తులు ఉండేందుకు గదుల నిర్మాణానికి అధికారులు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. నారాయణరెడ్డి , వెంకట్రావ్, వెంకటరెడ్డి, కూర వెంకట్రాములు, మాధవరెడ్డి, కోటం రాములు, భీమ్ రెడ్డి, రెడ్యానాయక్, వీరన్న, సత్యపాల్ పాల్గొన్నారు.

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
7.45,11.00,2.30,6.15,9.45
సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.30,6.00,9.30
సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
7.45,11.00,2.30,6.00,9.30

సంగీత 70 - ఆర్.సి.పురం 7.30,11.00,2.30,6.00,9.30
ఈశ్వర్ 70 - అత్తాపూర్ 7.30,11.00,2.30,6.00,9.30
శ్రీలక్ష్మి (ఇంద్ర నాగేంద్ర) - కర్మన్‌ఘాట్ 8.00,11.15,2.45,6.30,10.00
శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 7.30,11.00,2.30,6.00,9.30
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 7.30,11.15,2.45,6.30,10.15

MASS JATHARA



వరంగల్ · నిజామాబాద్ · ఆదిలాబాద్ · మెదక్ · ఖమ్మం · మహబూబ్‌నగర్ · కరీంనగర్ · నల్గొండ · రంగారెడ్డి

యథేచ్ఛగా నాపరాయి తవ్వకాలు

● ఎక్మాయి గట్టు ప్రభుత్వ భూముల్లో దందా
● మైన్స్ ఏడీకి కార్మికుల ఫిర్యాదు.. పరిశీలించిన అధికారులు

బషీరాబాద్, సెప్టెంబరు 28: మండలంలోని ఎక్మాయి గట్టుపై ప్రభుత్వ భూముల్లో అక్రమ నాపరాళ్ల తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఈక్రమంలో మైన్స్ అధికారులకు కొందరు ఫిర్యాదు చేయడంతో శనివారం ఏడీ సత్యనారయణ, ఎస్సై ఎంఎ గఫార్‌తో కలిసి తవ్వకాల ప్రాంతాన్ని పరిశీలించారు. లీజు పేరిట అక్రమ విద్యుత్‌తో తవ్వకాలకు పాల్పడుతున్నారని, కొందరి గనుల విద్యుత్ కనెక్షన్లను ఆ శాఖ అధికారులు తొలగించారు. ఏడీ నాపరాళ్ల తవ్వకాలు జరుపుతున్న గనులను కొన్నింటిని గుర్తించారు. ఒకచోట ఎక్సకవేటర్ ఉండడంతో సీజ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అక్కడునన గని యజమానులు, కార్మికులతో మాట్లాడారు. అక్కడున్న మిర్యాణం నర్సింహులు, మంజునాథ్ తదితరులు సొసైటీ పేరిట తవ్వకాలు జరుపుతూ కొందరు తమ ఇష్టారాజ్యంగా ప్రభుత్వ గని భూములను ఇతర ప్రాంతాల వారికి అమ్ముకుంటున్నారని ఏడీ, ఎస్సై ఎదుట ఆరోపించారు. లీజులు లేకుండా అక్రమంగా తవ్వకాలు జరిపితే ఇకపై ఎవరిని ఉపేక్షించబోమని ఏడీ హెచ్చరించారు. మైన్స్ అధికారులకు ఇదంతా తెలిసినా గనుల ప్రాంతాన్ని పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఏడీ శనివారం తవ్వకాల ప్రాంతానికి వచ్చి గంటల తరబడి వాహనంలో కూర్చొని తూతూ మంత్రంగా విచారణ జరిపి వెళ్లిపోయాడని స్థానికంగా కొందరు చర్చించుకున్నారు.

కష్టపడి పనిచేసే వారికే పదవులు

● అంచెలంచెలుగా ఎదిగిన రాజేశ్‌రెడ్డికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి



రాజేశ్‌రెడ్డికి నియామకపత్రం అందజేస్తున్న తిరుపతిరెడ్డి

బొంరాస్‌పేట్, సెప్టెంబరు 28: పార్టీలో కష్టపడి పనిచేసే వారికే పదవులు వస్తాయనేందుకు ఉదాహరణ వికారాబాద్, నారాయణపేట జిల్లాల్లో రేవంత్‌రెడ్డి సన్నిహితులుగా ఉన్న రాజేశ్‌రెడ్డి, వార్ల విజయ్‌కుమార్‌లకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవులు దక్కడమే. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి చొరవతో వికారాబాద్, నారాయణపేట జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్లుగా వారిద్దరికి ఈనెల 26న ఉత్తర్వులు జారీ అయ్యాయి. శనివారం బొంరాస్‌పేట్ మండల పర్యటనలో ఉన్న తిరుపతిరెడ్డి ఈ మేరకు చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన శేరి రాజేశ్‌రెడ్డికి నియామక పత్రం అందించారు. కొడంగల్‌లోని రేవంత్‌రెడ్డి నివాసంలో నియోజకవర్గ నాయకుల సమక్షంలో రాజేశ్‌రెడ్డిని శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. కాగా, చౌదర్‌పల్లికి చెందిన రాజేశ్‌రెడ్డి గతంలో టీడీపీలో మండలాధ్యక్షుడిగా పనిచేశారు. రేవంత్‌రెడ్డి కుటుంబానికి నమ్మకస్తుడిగా, సన్నిహితుడిగా ఉంటూ వారివెంటే నడిచారు. అప్పట్లో జడ్పీటీసీగా పనిచేశారు. కాగా, ఇన్నాళ్లు రేవంత్‌రెడ్డికి సన్నిహితుడిగా ఉంటూ వారి కృపకు పాత్రుడనయ్యానని, వారి ఆశీస్సులతో వరించిన పదవిని బాధ్యతగా భావిస్తూ ప్రజలకు సేవ చేసేందుకు కృషి చేస్తానని రాజేశ్‌రెడ్డి తెలిపారు. రేవంత్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు.

తిరుమల లడ్డూ అపవిత్రంపై క్షమా మంత్రజపం



ఆదర్శనగర్ వినాయక ఆలయంలో మంత్రజపంలో మహిళలు

తాండూరు, సెప్టెంబరు 28: తిరుమల వేంకటేశ్వర స్వామి లడ్డూ అపవిత్రమైందని తాండూరు పట్టణంలోని పలు దేవాలయాల్లో శనివారం క్షమ ప్రార్థన- కోటి క్షమాపణ యజ్ఞం పేరిట క్షమా మంత్రజపం జరిపించారు. 108 సార్లు గోవింద నామస్మరణతో వివిధ దేవాలయాలు మార్మోగాయి. హిందూ ఉత్సవ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో గీతా సత్సంగ్ సేవా సమితి, హిందూ సంఘాలు సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించాయి. ప్రాయశ్చిత్తం కొరకు క్షమాపణ మంత్రాన్ని జపించారు. జరిగిన అపవిత్రత వల్ల కలియుగ దైవమైన వేంకటేశ్వర స్వామిని క్షమాపణ కోరుతూ మహిళలు, తదితరులు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

ఆమనగల్లు, సెప్టెంబరు 28 : దసరా నేపథ్యంలో విజయ పాడిరైతుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ కడ్తాల గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సీఎం రేవంత్‌రెడ్డి, పాడిపరిశ్రమ శాఖ కమిషనర్, టీఎస్‌డీడీసీఎఫ్ ఎండీలకు వినతి పత్రాలు పంపినట్లు ఆయన పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వం రెండు బిల్లులను విడుదల చేయడం సంతోషదాయకమని అన్నారు. ఈనెల చివరి వరకు మరో మూడు బిల్లులు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో వాటిని కూడా విడుదల చేయాలని రామకృష్ణ కోరారు.

అక్టోబర్ 4న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

BLOCKBUSTER HIT నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (175/- 110/- 55/-)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30

GLOBAL CINEMAS RELEASE

అక్టోబర్ 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

అక్టోబర్ 4న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS 9848028739

రక్తం మరిగిన రహదారి



హైదరాబాద్ - బీజాపూర్ రోడ్డుపై వాహనాల రద్దీ

(5వ పేజీ తరువాయి)

ప్రయాణం సాగిస్తున్నారు. రోడ్డు మధ్యలో, రోడ్డు పక్కన ఏర్పడిన ఈ గుంతలు మృత్యువును తలపిస్తున్నాయి.

గుంతలతోనే చింత

తెలంగాణ పోలీస్ అకాడమీ జంక్షన్ సమీపంలో రెండడుగులకు పైగా గుంతలు ఏర్పడ్డాయి. స్వామినారాయణ గురుకుల పాఠశాల వద్ద రెండు అడుగుల లోతులో నాలుగు గుంతలున్నాయి. మొయినాబాద్ మండల కేంద్రంలోని ఎంఆర్‌సీహెచ్ వద్ద రెండడుగుల గుంతలు రెండు, కేసారం-మల్కాపూర్ సమీపంలో నాలుగు అడుగుల వెడల్పు పొడవు, అరడుగు లోతులో రెండు గుంతలు ప్రమాదభరితంగా మారాయి. చేవెళ్ల లోని కేసీఆర్ గార్డెన్ ఎదుట నాలుగు అడుగుల వెడల్పు, నాలుగు అడుగుల పొడవు, పీటున్నర లోతులో పెద్ద గొయ్యి ఏర్పడింది. ఈ గోతిలో పడి ఎంతోమంది ఆసుపత్రుల పాలయ్యారు సమీపంలోని ఎస్వీ దాబా వద్ద మూడు అడుగుల వెడల్పు, మూడు అడుగుల పొడవు, రెండడుగుల లోతులో రెండు గుంతలు ఏర్పడ్డాయి. బస్తేపూర్ సమీపంలోకి మూడు అడుగుల వెడల్పు, ఏడు అడుగుల పొడవు, అర అడుగుల లోతులో రెండు గుంతలు రోడ్డు మలుపులో డేంజర్‌గా మారాయి. దామరగిద్ద గేట్ సమీపంలో రెండున్నర అడుగుల వెడల్పు, పొడవు చొప్పున మూడు గుంతలు ఏర్పడ్డాయి. బస్తేపూర్-మీర్జాగూడ రోడ్డు మలుపు దాటగానే ఎనిమి అడుగుల పొడవు, రెండడుగుల వెడల్పు, అడుగు లోతులో గోతులు ప్రమాదంగా మారాయి. ఖానాపూర్ గేట్ సమీపంలో రెండడుగుల వెడల్పు, మూడడుగుల పొడవు, అర అడుగు లోతులో ఏర్పడిన గొయ్యి డేంజర్‌గా మారింది. కండ్లపల్లి సమీపంలో నాలుగుకీడుగుల పొడవు, మూడు అడుగుల వెడల్పు, అడుగు వరకు లోతులో గుంత ఏర్పడింది. చాలాచోట్ల ఈ రోడ్డుపై అడుగడుకో చిన్న సైజులో 265 చిన్న గుంతలున్నాయి.

ఈ మలుపులు.. మృత్యువుకు పిలుపులు

తెలంగాణ పోలీస్ అకాడమీ జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు 66 రోడ్డు మలుపులున్నాయి. అందులో ప్రమాదకరమైనవి 19. తెలంగాణ పోలీస్ అకాడమీ జంక్షన్ దాటిన తర్వాత రెండు మలుపులు, రాజె ఇంజన్‌వాల్స్ ఎనికెపల్లి చౌరస్తా, హిమాయత్‌నగర్, అజీజ్‌నగర్ పాత చౌరస్తా, చిలుకూరు మృగవని సమీపంలో రెండు మలుపులున్నాయి. అజీజ్‌నగర్ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం పక్కనే మరో రోడ్డు మలుపు ప్రమాదాన్ని తలపిస్తుంది. వీఆర్‌కే వద్ద, గండిపేట చౌరస్తా వద్ద రెండు మలుపులున్నాయి. అజీజ్‌నగర్ మజీద్ వద్ద, ఎనికేపల్లి-అజీజ్‌నగర్ మధ్యన రోడ్డు మలుపులు ప్రమాదభరితంగా మారాయి. స్వామినారాయణ గురుకుల కాలేజీ వద్ద రెండు మలుపులు ప్రమాదకరంగా మారాయి. భాస్కర మెడికల్ కళాశాల, అమ్డాపూర్ గేట్, మొయినాబాద్ పీఎస్-మల్లన్నగుడి, ఎంపీడీవో కార్యాలయం-ఫ్లోర్‌మిల్ వద్ద రోడ్డు మలుపులు ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

కనకమామిడి పాత రోడ్డు, కనకమామిడి స్టేజి వద్ద మలుపులు యమపురిని తలపిస్తున్నాయి. చిన్నషాపూర్ గేట్ సమీపంలో రెండు మలుపులు, పక్కనే ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ మలుపు, గ్రీన్‌ఫీల్డ్ రిసార్ట్స్, కేతిరెడ్డి గేట్ సమీపంలో, అప్పారెడ్డిగూడ-తోల్‌కట్టా మధ్య మూడు మలుపులు ప్రమాదభరితంగా మారాయి. ముడిమ్యాల స్టేజీ, అటవీ ప్రాంతం వద్ద రోడ్డు మలుపు, కందాడ, మల్కాపూర్ వద్ద రెండు చొప్పున రోడ్డు మలుపులు, కేసారం గేట్, చేవెళ్లకు రెండు కిలోమీటర్ల దూరంలో బృందావనం కాలనీ వద్ద, మహేందర్‌రెడ్డి జనరల్ ఆసుపత్రి, చేవెళ్లలోని షాబాద్ చౌరస్తా, బస్‌స్టేషన్, శంకర్‌పల్లి చౌరస్తా, కేజీఆర్ గార్డెన్ సమీపంలో, ఇబ్రహీంపల్లి గేట్ సమీపంలో రెండు మలుపులు ప్రమాదంగా మారాయి. ఎస్వీ దాబా, దామరగిద్ద గేట్ వద్ద రెండు మలుపులు, దామరగిద్ద-బస్తేపూర్ వద్ద మూడు, మీర్జాగూడ-ఖానాపూర్ వద్ద మూడు మలుపులు, ఖానాపూర్-ఆలూరు మధ్యన రెండు చోట్ల రోడ్డు మలుపులు డేంజర్‌గా మారాయి. అలాగే చిట్టంపల్లి, అంతారం- కండ్లపల్లి మధ్యన మూడు, అంతారం కండ్లపల్లి మధ్యన రెండు, కండ్లపల్లి-మన్నెగూడ మధ్యన రెండు చోట్ల రోడ్డు మలుపులు ప్రమాదాలకు నెలవుగా మారాయి.

మలుపుల వద్ద మృత్యు ఘోష

రోడ్డు మలుపుల వద్ద మృత్యుఘోష వినిపిస్తోంది. నిండు నూరేళ్లు బతకాల్సిన వారంతా రోడ్డు ప్రమాదాల బారిన పడి అర్ధంతరంగా తనువు చాలిస్తున్నారు. మలుపుల వద్ద జరిగిన కొన్ని ప్రమాదాలను పరిశీలిస్తే..

- వికారాబాద్ నుంచి అతివేగంతో దూసుకు వస్తున్న కారు చేవెళ్ల మండలం అంతారం- ఆలూరు మధ్యన రోడ్డు మలుపులో చెట్టుకు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో విజయవాడకు చెందిన ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు దుర్మరణం చెందారు.
- ఆలూరు-ఖానాపూర్ రోడ్డు మలుపులో ఆలూరుకు చెందిన యువకుడు దుర్మరణం చెందారు.
- ఖానాపూర్-మీర్జాగూడ మలుపు వద్ద కారు బోల్తాపడి ఇద్దరు దుర్మరణం చెందారు.
- బస్తేపూర్ గేట్ వద్ద చేవెళ్లకు చెందిన ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. మరో యువకుడు తీవ్ర గాయాలతో బతికి బటయ పడ్డాడు. అదే స్పాట్‌లో రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న బస్తేపూర్ గ్రామానికి చెందిన గోపాల్ దుర్మరణం చెందాడు.
- దామరగిద్ద వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నగరానికి చెందిన ఇద్దరు అక్కడిక్కడే మృతి చెందాడు.
- మల్కాపూర్ స్టేజీ సమీపంలో ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కొడంగల్‌కు చెందిన భార్య భర్త అక్కడిక్కడే దుర్మరణం చెందారు.
- కందాడ స్టేజీ రోడ్డు మలుపులో కారు బోరు లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓల్డ్ సిటీకి చెందిన నలుగురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు.
- చేవెళ్ల మండల కేంద్రంలోని స్వూర్తి రెస్టారెంట్ సమీపంలో మణికొండకు చెందిన వ్యక్తి కారు బోల్తాపడిన ఘటనలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి చెందారు.
- మొయినాబాద్ మండలం ఎనికెపల్లి స్టేజి వద్ద గత ఏడాది జరిగిన రోడ్డు ప్రమాదంలో సంగారెడ్డి పరిధిలోని బీరంగూడకు చెందిన రాంబాబు మృతి చెందాడు. ఇదే స్థలంలో హైదరాబాద్‌కు చెందిన షరీఫ్ మృత్యువాత పడ్డాడు.
- జేబీఐటీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుల్బర్గాకు చెందిన దస్తగిరి, తాజ్ హోటల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పీరం చెరువుకు చెందిన మంగళి బాలయ్య మృతి చెందాడు.
- అజీజ్‌నగర్ మూల మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చేవెళ్ల మండలం తంగెడపల్లికి చెందిన భవిత మృతి చెందింది.
- చిన్నషాపూర్ మూల మలుపు వద్ద జరిగిన ప్రమాదంలో బండ్లగూడకు చెందిన కార్తీక్‌రెడ్డి, హైదరాబాద్‌కు చెందిన ప్రసాద్ కుమార్ అక్కడిక్కడే దుర్మరణం చెందారు.
- 2023 డిసెంబర్ 21న షాదూరు మండలం కండ్లపల్లి గేట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి చెందాడు. ఇదే స్థలంలో మూడేళ్లలో 18 మంది మృతి చెందారు. 27 మంది గాయపడ్డారు.

గడ్డితో కప్పుకున్న డివైడర్

తెలంగాణ పోలీస్ అకాడమీ జంక్షన్ నుంచి మొయినాబాద్ వరకు రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ కనిపించడం లేదు. సుమారు 12 కిలో మీటర్ల మేర డివైడర్ మధ్యలో పిచ్చిమొక్కలు, గడ్డి పేరుకుపోయింది. దీంతో డివైడర్ కనిపించడం లేదు. గ్రామాలకు వెళ్లే రోడ్లతో పాటు ప్రధాన చౌరస్తాలో సూచిక బోర్డులు కరువయ్యాయి.

విరిగిన బోల్‌గాడ్స్..

మొయినాబాద్ నుంచి మన్నెగూడ వరకు డివైడర్ లేకపోవడంతో ట్రాఫిక్ పోలీసులు బోల్‌గాడ్స్ ఏర్పాటు చేశారు. ప్రమాలు జరగకుండా మధ్యలో ఏర్పాటు చేసిన ఈ బోల్‌గాడ్స్ ఎక్కడికక్కడే విరిగిపోయాయి. రోడ్డు ఇరుకుగా ఉండటం.. ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి... ముందు వాహనాన్ని ఓవర్ టెక్ చేస్తూ వెళుతున్న క్రమంలో బోల్‌గాడ్స్ విరిగి పోయాయి. దీంతో ప్రమదాలు జరుగుతున్నాయి.

సమన్వయ లోపం.. వాహనదారులకు శాపం

హైదరాబాద్ - బీజాపూర్ రోడ్డుగా ఉన్న తెలంగాణ పోలీస్ అకాడమీ జంక్షన్ నుంచి మన్నెగూడ, వయా పరిగి రోడ్డును 2018లో నేషనల్ హైవేగా కేంద్ర గుర్తించింది. అప్పటి వరకు ఆర్‌అండ్‌బీ అధికారుల ఆధీనంలో ఉన్న ఈ రోడ్డు హైవేగా ప్రకటించడంతో ఆర్‌అండ్‌బీ అధికారులు పక్కకు తప్పుకున్నారు. నాటి నుంచి నేటి వరకు రోడ్డుపైన ఏర్పడిన గుంతల్లో కనీసం గంపెడు మట్టి కూడా పోయలేదు. దీంతో యువకులు శ్రమదానంతో ఆలూరు వద్ద కొన్నిచోట్ల రోడ్లపై గుంతలను పూడ్చారు. అలాగే చేవెళ్లలో ఏర్పడిన పెద్ద గుంతలో కంకర పోసినప్పటికీ వానలు, వాహనాల రద్దీతో కంకర లేచిపోయి గుంతలు తేలాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు, యువకులు స్వచ్ఛందంగా గుంతలు పూడ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ.. వాహనాల లోడ్‌కు గుంతలు యథావిధిగా మారుతున్నాయి.

మహామహులు ఏలినా?

ఈ రోడ్డుపై ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన మహామహులు ప్రయాణించారు. కానీ.. అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. కీలక పదవులు అనువించిన వారు కూడా ఈ రోడ్డు కోసం పట్టించుకున్న దాఖలాలు లేవన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు స్పందించి రోడ్డు విస్తరణకు చర్యలు చేపట్టి వెంటనే పనులు ప్రారంభిస్తారో లేక గత పాలకుల మాదిరిగానే వ్యవహరిస్తారో ఇక వేచి చూడాల్సిందేనని ఈ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు.



నిత్యం ప్రమాదాలు జరిగే ప్రాంతాలు
మొయినాబాద్ మండలం రాజె ఇంజన్‌వాల్
2. ఎనికేపల్లి చౌరస్తా
3. హిమాయత్‌నగర్ చౌరస్తా
4. పాత అజీజ్‌నగర్ గేట్
5. కనకమామిడి
6. గ్రీన్‌ఫీల్డ్
7. తోల్‌కట్టా
8. చేవెళ్ల మండలం కందవాడ
9. మల్కాపూర్
10. కేసారం
11. షాబాద్ చౌరస్తా
12. శంకర్‌పల్లి చౌరస్తా
13. ఇబ్రహీంపల్లిగేట్-మోడల్ కాలనీ
14. దామరగిద్ద గేట్
15. బస్తేపూర్, మీర్జాగూడ
16. ఖానాపూర్
17. ఆలూరు
18. అంతారం
19. కండ్లపల్లి గేట్

మహామహులు ఏలినా?

ఈ రోడ్డుపై ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన మహామహులు ప్రయాణించారు. కానీ.. అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. కీలక పదవులు అనువించిన వారు కూడా ఈ రోడ్డు కోసం పట్టించుకున్న దాఖలాలు లేవన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు స్పందించి రోడ్డు విస్తరణకు చర్యలు చేపట్టి వెంటనే పనులు ప్రారంభిస్తారో లేక గత పాలకుల మాదిరిగానే వ్యవహరిస్తారో ఇక వేచి చూడాల్సిందేనని ఈ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు.

సీఎం సారు.. స్పీకర్ గారూ జర జూడండి..

రోడ్డు విస్తరణ పనులు ప్రారంభానికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఈ ప్రాంత ప్రజలు గంపెడాశలు పెట్టుకున్నారు. ఇప్పటి వరకు జరగలేదు. కానీ.. ఇప్పుడు కచ్చితంగా రోడ్డు విస్తరణ జరుగుతుందనే నమ్మకంతో ఉన్నారు. ఆయనకు తోడు అదే జిల్లాకు చెందిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సైతం రోడ్డు విస్తరణకు సంబంధించి ప్రత్యేక చొరవ తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సీఎం, స్పీకర్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు కృషి చేయాలని కోరుతున్నారు.



ఎలాంటి సూచిక బోర్డులేని మన్నెగూడ బైపాస్ రోడ్డు చౌరస్తా

రోడ్డు విస్తరణ వివరాలు

విస్తరించాల్సింది.. తెలంగాణ పోలీస్ అకాడమీ జంక్షన్ టు మన్నెగూడ

దూరం	బైపాస్‌లు	ప్రభుత్వం వద్ద ఉన్నది
46 కిలోమీటర్లు	02	69.25 హెక్టార్లు
ప్రాజెక్టు వ్యయం 956 కోట్లు	భూ సేకరణ వ్యయం 156.80 కోట్లు	ప్రైవేట్ వ్యక్తుల నుంచి
అండర్‌పాస్‌లు 18	సేకరించాల్సిన భూమి 266.55 హెక్టార్లు	సేకరిస్తున్నది 154.56 హెక్టార్లు

ఉన్న పొలం అమ్మి.. చికిత్సకు వెచ్చించి!

● కూలీలుగా మారిన కుటుంబం



కుడికాలు కోల్పోయిన చాకలి అశోక్

చేవెళ్ల మండలం కౌకుంట్లకు చెందిన చాకలి అశోక్ రైతు. ఆయన బైక్‌పై చేవెళ్లకు హైదరాబాద్ - బీజాపూర్ జాతీయ రహదారిపై బైక్‌పై వస్తుండగా మీర్జాగూడ గేట్ వద్దకు రాగానే వెనుక నుంచి వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి అతడి కాళ్లపై నుంచి వెళ్లింది. దీంతో అతడి కాలు నుజ్జునుజ్జయ్యింది. ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు కుడికాలును పూర్తిగా తొలగించారు. ఈ ఘటన జరిగి రెండేళ్లవు తోంది. కూలి చేసుకుని కుటుంబాన్ని పోషించే అశోక్ ఇంటికే పరిమితమయ్యాడు. ఇంటి పెద్దదిక్కు మూలన పడటంతో ఆర్థిక పరిస్థితి దారుణంగా మారింది. ఆసుపత్రి ఖర్చుల కోసం ప్రైవేట్ వ్యక్తుల వద్ద చేసిన అప్పులు తీర్చడానికి తనకున్న అరెకరం పొలం అమ్మేశాడు. రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని ఆర్థికంగా చిదిమేసింది. భార్య పిల్లలు ఇప్పుడు కూలీలుగా మారారు. ప్రభుత్వం అతనికి దివ్యాంగ పింఛన్ కూడా మంజూరు చేయలేదు.

ఉన్న ఒక్క కొడుకూ చనిపోయాడు



అల్లారు ముద్దుగా పెంచి పెద్ద చేసిన ఒక్కగా నొక్క కొడుకును ఆ దేవుడు తీసుకెళ్లాడు. నేను ఏం పాపం చేశానో.! భర్తకాలం చేశాడు. కొడుకుని రోడ్డు ప్రమాదం బలి తీసుకుంది. నాకు ఇద్దరు పిల్లలు, కంటికి రెప్పలా చూసుకునే భర్త చనిపోయాడు. చేతికొచ్చిన కొడుకు కానరాని లోకాలకు వెళ్లిపోయాడు. పెళ్లీడుకొచ్చిన బిడ్డ ఎదపై ఉంది. కుటుంబాన్ని పోషించే వారు లేక పోవడంతో వృద్ధురాలు గారెల కమలమ్మ కొడుకు రవీందర్ ప్రైవేట్ జాబ్ చేస్తూ కుటుంబాన్ని పోషించే వాడు. రెండున్నరేళ్ల క్రితం తన స్నేహితులతో కలిసి కారులో చేవెళ్ల కు ప్రయాణమయ్యాడు. బస్తేపూర్ సమీపంలో కారు బోల్తా పడింది. కారులో ఉన్న నలుగురిలో ముగ్గురు చనిపోయారు. అందులో రవీందర్ కూడా ఉన్నాడు. కుటుంబాన్ని పోషించే ఒక్కగానొక్క కొడుకు రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో కుటుంబం రోడ్డున పడింది. కొడుకుకు పెళ్లి కాలేదని, పెళ్లీడుకొచ్చిన బిడ్డ ఉందని, ఆమె పెళ్లి ఎలాచేయాలో తెలియక కన్నీరు మున్నీరవుతోంది. కనీసం పూట గడవడం కష్టంగా ఉందని వాపోయింది. - మృతుడి తల్లి గారెల కమలమ్మ, ఆలూరు, చేవెళ్ల మండలం

హైవేపై ఎంతోమంది చనిపోతున్నారు



హైదరాబాద్-బీజేపీ రహదారిపై ఎంతో మంది చనిపోతున్నారు. రోడ్డు విస్తరణ పనులు ముందుకు సాగడం లేదు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నారు కానీ రోడ్డు విస్తరణ పనులు మాత్రం అక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. ప్రభుత్వం ఆలస్యం చేకుండా వెంటనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి. - సయ్యద్, ఇక్రమోద్దీన్, మల్కాపూర్, చేవెళ్ల మండలం

రోడ్డు విస్తరణ పనులు త్వరగా చేపట్టాలి



చేవెళ్ల-బీజాపూర్ రహదారి విస్తరణ పనులు త్వరగా చేపట్టాలి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం, ప్రజాప్రతినిధుల చేతకాని తనంతో హైవే పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసి రెండున్నరేళ్లవుతున్నా. ఇప్పటి వరకు పనులు చేపట్టలేదు. రోడ్డు మధ్యలో గుంతలు పడితే.. కనీసం పూడ్చి నాథుడే లేకుండా పోయారు. - పైండ్ల సాయిరెడ్డి, ఇబ్రహీంపల్లి, చేవెళ్ల మండలం

'తిరుమలలో అన్యమతస్థులు డిక్లరేషన్ ఇవ్వాలి'

షాద్‌నగర్ అర్బన్, సెప్టెంబరు 28: తిరుమల వేంకటేశ్వరుడిని దర్శించుకోవడానికి అన్యమతస్థులు ఏ స్థాయిలో ఉన్నా డిక్లరేషన్ ఇవ్వాల్సిందేనని టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు బక్కని నర్సింహులు స్పష్టం చేశారు. షాద్‌నగర్‌లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తిరుమలపై ఏపీ మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యలను తప్పుపట్టారు. కులాల పట్టింపు లేకుండా హిందువులందరూ వేంకటేశ్వరుడిని దర్శించుకోవచ్చని, అన్యమతస్థులు దర్శనానికి వస్తే డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రపతి హోదాలో వచ్చిన అబ్దుల్ కలాంతో పాటు సోనియాగాంధీ సైతం డిక్లరేషన్ ఇచ్చారని, జగన్ సీఎం హోదాలో తిరుమలకు వచ్చినప్పుడల్లా డిక్లరేషన్‌ను అడిగిన అధికారులపై కన్నెర్ర చేస్తూ వెళ్లాడని తెలిపారు. ఇక దళితుల పరిస్థితి ఏమిటని రెచ్చగొడుతూ హిందువుల ఐక్యతను దెబ్బతీసే యత్నం చేసిన జగన్‌పై కేసు నమోదు చేసి, చర్యలు తీసుకోవాల కోరారు.

డ్రగ్స్‌తో జీవితాలను నాశనం చేసుకోవద్దు



ప్రతిజ్ఞ చేయిస్తున్న డీసీపీ సుబ్బరామిరెడ్డి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 28: మాదక ద్రవ్యాలు, మత్తు మందులకు అలవాటు పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (టీఎస్ఏఎన్‌బీ) డీసీపీ సుబ్బరామిరెడ్డి తెలిపారు. ఇబ్రహీంపట్నంలోని గురునానక్ విద్యాసంస్థల్లో శనివారం టీఎస్ఏఎన్‌బీ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్‌పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులనుద్దేశించి డీసీపీ మాట్లాడారు. డ్రగ్స్‌కు బానిసలైన వారిని ఆదుకునేందుకు టోల్‌ఫ్రీ నంబర్-14446 నిరంతరం పనిచేస్తుదని, డ్రగ్స్‌కు సంబంధించి సమాచారం ఇచ్చేందుకు టోల్‌ఫ్రీ నంబర్-8712671111ను సంప్రదించాలని చెప్పారు. విద్యాసంస్థల వైస్ చైర్మన్, చాన్సలర్ గగన్‌దీప్‌సింగ్ కోహ్లీ, ఎండీ డా.హెచ్.ఎస్.సైనీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల దృష్టిని మళ్లించేందుకే 'హైడ్రా'



మాట్లాడుతున్న జైపాల్‌యాదవ్

కడ్తాల్, సెప్టెంబరు 28: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పేదల బతుకులను రోడ్డు పాలు చేస్తోందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జైపాల్‌యాదవ్ అన్నారు. ఆరు గ్యారంటీల అమలులో విఫలమైన రేవంత్ సర్కార్.. ప్రజల దృష్టిని మళ్లించడానికి హైడ్రా, మూసీ ప్రక్షాళన వంటివి తెరపైకి తెచ్చిందన్నారు. మైసిగండిలో శనివారం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు హర్యానాయక్ నివాసంలో మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, ఆర్ఎస్ఎస్ఎం కో-ఆర్డినేటర్ వీరయ్య, బీఆర్ఎస్ కడ్తాల గ్రామాధ్యక్షుడు రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ లచ్చిరామ్ నాయక్‌లతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో సామాన్య ప్రజల్లో భయాందోళన సృష్టిస్తుందని, ప్రభుత్వ అనుమతుల మేరకే నిర్మించుకున్న ఇళ్లు అక్రమమంటూ కూల్చడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్, నాలాలు, ప్రభుత్వ భూములని తెలిసి కూడా గతంలో నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇచ్చారని, ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు.

కబ్జా చెరవీడిన రూ.30కోట్ల ప్రభుత్వ భూమి



ప్రభుత్వ భూమిలో బోర్డు ఏర్పాటు చేస్తున్న అధికారులు

మొయినాబాద్, సెప్టెంబరు 28 : మండలంలోని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు శనివారం కూల్చివేయించారు. కనకమామిడి రెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 5 10/పీలోని రూ.30కోట్ల విలువైన ఐదెకరాల ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేసి గదులు నిర్మిస్తున్నారని స్థానికులు తహసీల్దార్ గౌతమ్‌కుమార్‌కు సమాచారం అందించారు. ఆర్ఐ సుజీత్‌రెడ్డి, సర్వేయర్ జలజ ద్వారా వివరాలు తెలుసుకున్న తహసీల్దార్.. ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. 261 పట్టా భూమి పేరు చెప్పి ప్రభుత్వ స్థలంలోకి అక్రమంగా ప్రవేశించినట్లు అధికారులు గుర్తించారు. లేఅవుట్ వేసి ప్లాట్లుగా అమ్మడానికి యత్నిస్తున్నారని నిర్ధారించుకున్న అధికారులు.. భూమి చుట్టూ వేసిన ఫెన్సింగ్, గదులను జేసీబీతో నేలమట్టం చేసి స్వాధీనం చేసుకున్నారు. అందులో ప్రభుత్వ భూమి సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కబ్జాచేస్తే జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. భూమిని కబ్జాచేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని ఆయన తెలిపారు.

తీన్మార్ మల్లన్నపై పోలీసులకు ఫిర్యాదు

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 28: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై రెడ్డి జాగృతి సభ్యులు పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తీన్మార్ మల్లన్న ప్రతీరోజు ఉదయం మార్నింగ్ న్యూస్ విత్ మల్లన్న అనే ప్రోగ్రాంలో రెడ్డిలను అగౌరవ పరుస్తున్నారని రెడ్డి జాగృతి సభ్యులు మేక సోమిరెడ్డి, రవీందర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డిలు ఫిర్యాదులో పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో చేరి ఎమ్మెల్సీ పదవి పొందిన మల్లన్న అధికార పార్టీ రేవంత్‌రెడ్డిపై వ్యతిరేకంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. దమ్ముంటే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలన్నారు. రెడ్డిలకు వ్యతిరేకంగా తప్పుడు ప్రచారం చేస్తున్న మల్లన్నపై చర్యలు తీసుకోవాలని పోచారం ఐటీసీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సన్మానం



కడ్తాల్, సెప్టెంబరు 28: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు శనివారం కడ్తాల మండల కేంద్రంలో ఘన స్వాగతం లభించింది. సమగ్ర బీసీ కులగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ శనివారం కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన బీసీ మహాధర్నాకు వెళ్తున్న మల్లన్నకు కడ్తాల లో బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు పిప్పళ్ల వెంకటేశ్ ఆధ్వర్యంలో బీసీ సంఘం నాయకులు స్వాగతం పలికారు. ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని పూలమాలలువేసి నివాళులర్పించారు. మల్లన్నను సత్కరించి అభినందించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, మండల ప్రధాన కార్యదర్శి మూడ రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే మానవాళి మనుగడ

ఆమనగల్లు, సెప్టెంబరు 28: మొక్కల పెంపకంపైనే పర్యావరణ పరిరక్షణ, మానవాళి మనుగడ ఆధారపడ్డాయని ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్ వసంత అన్నారు. ఆమనగల్లులో శనివారం 'స్వచ్ఛతా హీ సేవ'లో భాగంగా మొక్కలునాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్, అధికారులు, సిబ్బంది మొక్కలు నాటారు. మున్సిపల్ మేనేజర్ సత్యనారాయణ, షర్పు, వెంకటేశ్, రామకృష్ణ, సంతోష, సురేందర్, మోహిన్, పర్వతాలు, ఎల్లయ్య పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న నాగచంద్రికాదేవి, వయోవృద్ధులు తదితరులు

వృద్ధులను సంరక్షించుకోవాలి

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): వృద్ధులను సంరక్షించుకుని, చివరి దశలో వారికి అండగా నిలవాలని కిన్నెర వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకురాలు నాగచంద్రికాదేవి అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ముచ్చింతల్‌లో సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలకు 1997, 2007 వృద్ధుల చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు.నాగచంద్రికాదేవి మాట్లాడుతూ సమాజాభివృద్ధి కోసం వృద్ధుల సూచనలు, సలహాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. అనంతరం 'వృద్ధులను రక్షించుకుందాం' పోస్టర్‌ను విడుదల చేశారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సొసైటీ స్టేట్ కౌన్సిల్ మెంబర్లు పార్థసారథి, నాగేశ్వర్‌రావు, హెల్పేజ్ ఇండియా కోఆర్డినేటర్ శ్యాం, డీడబ్ల్యూవో పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులు, వితంతువులకు మాజీ సర్పంచ్ చేయూత

నెలనెలా రూ.2వేల చొప్పున అందజేత



ఆర్థిక సాయం చేస్తున్న సురేందర్ గౌడ్

శంకర్‌పల్లి, సెప్టెంబరు 28: నిరుపేదలను ఆదుకునేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని పర్వేద మాజీ సర్పంచ్ అనితా సురేందర్‌గౌడ్ తెలిపారు. గ్రామంలో శనివారం 25 మంది వృద్ధులు, వితంతువులకు ఆమె సొంతంగా ఒక్కొక్కరికి రూ.2వేల చొప్పున అందజేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వారికి పింఛన్ మంజూరు చేసే వరకు నెలనెలా డబ్బులు ఇవ్వనున్నట్లు చెప్పారు. కాగా, ఏడాదిగా నెలనెలా రూ.2వేలు ఇస్తున్నట్లు ఆమె చెప్పారు.

పనులు నాణ్యతగా చేపట్టాలి

కడ్తాల్, సెప్టెంబరు 28: ప్రభుత్వాలు వివిధ పథకాల కింద చేపడుతున్న పనులు నాణ్యతగా చేపట్టాలని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి కోరారు. మండల కేంద్రంలోని తలకొండపల్లి చౌరస్తా వద్ద హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి పక్కన ఎన్‌హెచ్ఏఐ ఆధ్వర్యంలో చేపడుతున్న మరమ్మతు పనులను శనివారం ఆయన పరిశీలించారు. పనులు నాణ్యతగా చేపట్టాలని డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ భరద్వాజ్‌ను కోరారు. మూడ అశోక్, జలంధర్ రెడ్డి, వెంకటేశ్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమాజ్‌వాదీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా మహేందర్



కందుకూరు, సెప్టెంబరు 28: మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన కానుపురం మహేందర్‌ను సమాజ్‌వాదీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు రాష్ట్ర కార్యదర్శి కటికెల శ్రీహరి తెలిపారు. శనివారం మహేందర్‌కు నియామక పత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. కందుకూరు మండటంలో త్వరలో పార్టీ పూర్తిస్థాయి కమిటీని నియమించనున్నట్లు తెలిపారు.

● ఘనంగా పోషణమాస వారోత్సవాలు



శంషాబాద్ మండలంలోని నర్ఖూడ సెక్టార్ పరిధిలోని మల్కారంలో శనివారం పోషణమాస వారోత్సవాలు నిర్వహించారు. సీడీపీవో శాంతి గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. చిన్నారులకు అక్షరభ్యాసం, అన్నప్రాసన చేయించారు. - శంషాబాద్ రూరల్, సెప్టెంబరు 28

ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి


చెక్కులు పంపిణీ చేస్తున్న కడా ప్రత్యేకాధికారి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి

బొంరాస్‌పేట్, సెప్టెంబరు 28: కుటుంబానికి ఆడపడుచు భారం కాకూడదనే ఉద్దేశంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో ప్రభుత్వం అండగా నిలుస్తోందని కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతిరెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయం చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పద్మావతి, కాంగ్రెస్ నాయకులు నర్సింహులుగౌడ్, జయకృష్ణ, రాజేశ్‌రెడ్డి, వెంకట్రాములుగౌడ్, అంజిల్‌రెడ్డి, సంతోష్, మల్లికార్జున్, మెరుగు వెంకటయ్య, నర్సింహులు నాయుడు, రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులను బలోపేతం చేస్తాం


కులకచర్ల: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

కులకచర్ల, సెప్టెంబరు 28: సహకార సంఘాల ద్వారా రైతులను బలోపేతం చేస్తామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. స్థానికంగా జరిగిన సర్వసభ్య సమావేశంలో శనివారం ఆయన పాల్గొని మాట్లాడారు. సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య మాట్లాడుతూ వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

దోమ: పేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పరిగి ఎమ్మెల్యే అన్నారు. దిర్సంపల్లి గ్రామంలో గ్యాస్ సబ్సిడీ గుర్తింపు పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం రూ.27లక్షలతో సైన్స్ ల్యాబ్, గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

పరిగి: పరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రిన్సిపాల్ ఎం.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేను వారు సన్మానించారు. కళాశాలలో తాగునీటి సమస్య, ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధ్యాపకులు విన్నవించారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి

తాండూరు, సెప్టెంబరు 28: స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ జయంతి వేడుకలను శనివారం తాండూరులో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, నాయకులు దోమ కృష్ణయ్య, సంగమేశ్వర్ పాల్గొన్నారు.

కొడంగల్: రెవల్యూషనరీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతిని నిర్వహించారు. కొడంగల్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా, వీబీఆర్ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో శనివారం రాష్ట్ర అధ్యక్షుడు భీమారాజు ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంతర పోరాట స్ఫూర్తి, స్వాతంత్ర్య సమరానికి, విప్లవాత్మక మార్పునకు శక్తిమంతమైన చిహ్నం భగత్‌సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు బందెప్ప, భీమేశ్, రవి, ఆంజనేయులు, మహేశ్, రాజు పాల్గొన్నారు.

గర్భిణులకు పోషకాహారం అందించాలి

తాండూరు రూరల్ సెప్టెంబరు 28: గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పోషకాహారం అందించాలని సీడీపీవో కాంతారావు అన్నారు. మండలంలోని కరన్‌కోట్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణమాసం వేడుకలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, 0-6 ఏళ్ల పిల్లల వరకు కావాల్సిన పోషకాహారం అందించాలని సూచించారు. తక్కువ బరువున్న పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రక్తహీనత లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు సామూహిక సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో శ్రీలక్ష్మి, సెక్టార్ సూపర్‌వైజర్లు సుశీల, రాణి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కూల్చినా.. ఆగని అక్రమ నిర్మాణాలు


అక్రమంగా నిర్మించిన ప్రీకాస్ట్ గోడ

మేడ్చల్‌టౌన్, సెప్టెంబరు 28: మండలంలోని డబీల్‌పోర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 112, 113లో వెలిసిన అక్రమ లేఅవుట్‌లో రియల్టర్లు తిరిగి నిర్మాణాలు ప్రారంభించారు. నాలుగు రోజులు తిరగకముందే శనివారం రియల్టర్లు తిరిగి తమ ప్లాట్లలో ప్రీకాస్ట్ గోడలను నిర్మించారు. అక్రమ వెంచర్ వ్యవహారంలో రియల్టర్లు వ్యవహరిస్తున్న తీరుపట్ల పంచాయతీ అధికారులు, ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. రియల్టర్లకు కొందరు రాజకీయ నాయకుల అండదండలు వుండటంతో అధికారుల ఆదేశాలనూ బేఖాత్ చేసి ప్రీకాస్ట్ గోడలను నిర్మిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో కఠినచర్యలు తప్పవని స్థానిక పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి తెలిపారు.

'పేదలపై హైడ్రా జులుం'

వికారాబాద్, సెప్టెంబరు 28: బడా బాబుల, ప్రజాప్రతినిధుల అక్రమ కట్టడాలను వదిలిపెట్టి అమాయకులైన నిరుపేదలపై జులుం సరికాదని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంచన్‌పల్లి సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. చెరువులు, నదుల పరిరక్షణ పేరుతో నిరుపేదల నివాసాలను కూల్చివేస్తూ ప్రభుత్వం రాక్షస ఆనందం పొందుతుందన్నారు. ఎన్నికల సమయంలో అనేక అడ్డగోలు హామీలిచ్చి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీల్లో ఒక్కటీ పూర్తిస్థాయిలో నెరవేర్చకుండా ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. హైడ్రా సమక్షంలో నదులను చెరువులను కాపాడాలనే ఉద్దేశాన్ని స్వాగతిస్తున్నామని కానీ నిరుపేదల బాధితులకు తగిన ప్రత్యామ్నాయని చూపించి వారి సహకారంతో ముందుకు వెళ్లాలని సూచించారు. లేదంటే ప్రజాగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు.

రాజీతోనే కేసుల సత్వర పరిష్కారం

పరిగి,సెప్టెంబరు 28: కేసుల్లోని ఇరుపక్షాలు రాజీపడితే కేసులను సత్వరమే పరిష్కరిస్తామని పరిగి మున్సిఫ్‌కోర్టు న్యాయాధికారి నాగుల శిల్ప అన్నారు. కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించి 21 క్రిమినల్ కేసులు, 93 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఐదు సివిల్ కేసులు, ఐదు ఎక్సైజ్ కేసులు, నాలుగు పిఎల్‌సి కేసులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరిగి డీఎస్పీ కరుణ సాగర్, సీఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్/దౌల్తాబాద్: కొడంగల్ మున్సిఫ్‌కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో ఐపీసీ-1, సీసీ ఎక్సైజ్-36, ఎస్‌టీసీ-38, యంసీ-1 కేసులను పరిష్కరించినట్లు న్యాయాధికారి శ్రీరామ్ తెలిపారు. సీఐ శ్రీధర్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby informing that **Sri. Randa Ramuloo@ Randa Ramulu S/o, Randa Bhuchaiah** R/o Ananthagipally, Vikarabad, Vikarabad Dist. My Client **M/s SHRIRAM FINANCE LTD. Vikarabad Branch.** Vikarabad Dist. With a Requesting to advance of Loan by mortgaging her Property.

PART-1 DESCRIPTION AND LOCATION OF THE PROPERTY.

All that the Open Plot No.25, Sy No:347 in, Admeasurig 201.66sq. yds, Situated at Alampally Village, Vikarabad Mandal, Vikarabad Dist. And **Bounded: North:** Open Plot No.26. **South:** Open Plot No.24. **East:** 40'-0" Wide Road.**West:** Open Plot No.18. My client if any person./Institution if having objections, claims interest disputed for the above, intended transaction he/she /they may contact the undersign with document proof substantiating his/her /their objections claims details if disputes etc., within (5) days from the date will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

SD/- K SRINIVAS RAO, C. KAPIL DEV
Advocates, Off: 4-7-226/109, Sakethnagar, Vikarabad, Vikarabad. Dist-501101, PH: 9246362213; 9603019574.


B.P.Ed కోర్సులో దరఖాస్తులు
డిగ్రీ పాస్ అయిన వారికి B.P.Ed
బ్యాచ్‌లర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యూకేషన్
మేనేజ్‌మెంట్ సీట్స్ అవేలబుల్-(24-25)
12.09.24 నుండి 30.09.2024 వరకు.
A right way of your Bright future
సంప్రదించవలసిన చిరునామా
K.V.M. కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్
కుల్కచర్ల,వికారాబాద్ జిల్లా సెల్: 9908822520,9440768809

ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి


వికారాబాద్: పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేయిస్తున్న చైర్‌పర్సన్ మంజుల

వికారాబాద్, సెప్టెంబరు 28: పారిశుధ్య కార్మికులు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మునిసిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా శనివారం మునిసిపల్ కార్యాలయంలో కార్మికులకు హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జాకీర్ అహమ్మద్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎస్ఐ ఏసు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

'క్లీన్ కంట్రీ - గ్రీన్ కంట్రీ' పేరిట ర్యాలీ

తాండూరు: స్వచ్ఛతా హీ సేవా - 2024 కార్యక్రమంలో భాగంగా శనివారం తాండూరు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు పరిసరాల పరిశుభ్రత, అంటు వ్యాధులు, తడి,పొడి చెత్తపై పట్టణంలో ర్యాలీ నిర్వహించడంతో పాటు ప్రధాన కూడలిలో ప్రజలకు అవగాహన కల్పించారు. స్వచ్ఛభారత్ పేరిట క్లీన్‌కంట్రీ - గ్రీన్‌కంట్రీ- ఇండియాన్ డ్రీమ్ కంట్రీ పేరిట ప్లకార్డులతో ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్, మేనేజర్ నరేందర్‌రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ విజయరాణి పాల్గొన్నారు. అదేవిధంగా తాండూరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో స్వచ్ఛతా హీ సేవా 2020-24 కార్యక్రమాన్ని ఆర్ఎంఓ ఆనంద్ కుమార్‌రెడ్డి ప్రారంభించారు.


తాండూరు ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు

కొడంగల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి


సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్

కొడంగల్, సెప్టెంబరు 28: కొడంగల్ మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం సాధారణ సమావేశాన్ని నిర్వహించి అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. మున్సిపల్ పరిధిలోని 12 వార్డుల్లో అత్యవసరమైన, ఇతరాత్ర పనులను గుర్తించి అభివృద్ధికి తీర్మానించారు. ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి రాజేందర్, కమిషనర్ బలరాంనాయక్, ఏఈ రాకేశ్‌రెడ్డి, సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వయోవృద్ధుల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

వికారాబాద్, సెప్టెంబరు 28 : అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా శనివారం కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డిలు వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

నాగారంలో రూ.6.50కోట్లతో పనులు


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

కీసర రూరల్, సెప్టెంబరు 28: నాగారం మున్సిపాలిటీలో రూ.6.50కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చైర్మన్ చంద్రారెడ్డి తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సీసీ రోడ్డు నిర్మాణం, అండర్ డ్రైనేజీ నిర్మాణం, పార్కుల సుందరీకరణ తదితర అభివృద్ధి పనులకు రూ.6.50కోట్లు వెచ్చించినట్లు వెల్లడించారు. ఇందుకు గాను మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు వివరించారు. ఈ సమావేశంలోఓ మున్సిపల్ వైస్‌చైర్మన్ మల్లేష్‌యాదవ్, కమిషనర్ రాజేందర్‌కుమార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

దమ్మాయిగూడలో..

దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో రూ.93.57లక్షలతో పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు చేశారు. పారిశుధ్య కార్మికులకు కాస్మొటిక్స్ కొనుగోలుకు రూ.5లక్షలు, ఇంకుడుగుంతల నిర్మాణానికి రూ.2లక్షలు, పార్కు ఫెన్సింగ్‌కు రూ.3లక్షలు, పారిశుధ్య సామగ్రికి రూ.4.57లక్షలు, వాహనాల మరమ్మతుకు రూ.4లక్షలు, పోచమ్మ గుడికి దారిలో రోడ్డునిర్మాణానికి రూ.35లక్షలు, ప్రగతినగర్ నుంచి ఐకాం కంపనీ(కీసర - కుషాయిగూడ రోడ్డు) వరకు బీటీరోడ్డు నిర్మాణానికి రూ.40లక్షలు కేటాయిస్తూ కౌన్సిల్‌లో ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ నరేందర్‌రెడ్డి, కమిషనర్ నాగమణి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమానికి చర్యలు


బస్‌పాస్‌లను అందజేస్తున్న చైర్‌పర్సన్

ఘట్‌కేసర్, సెప్టెంబరు 28: విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని శివారెడ్డిగూడ, కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శనివారం ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సైదులుతో కలిసి శనివారం 200 మంది విద్యార్థులకు బస్‌పాసులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ మల్లేష్, కోఆప్షన్ సభ్యుడు సౌకత్‌మియా, నాయకులు, బర్ల రాదాకృష్ణ, ధర్మారెడ్డి పాల్గొన్నారు.

ఫేక్ నెంబర్ లారీ సీజ్

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 28: ఫేక్ నెంబర్‌ప్లేట్‌తో ఇసుక రవాణా చేస్తున్న లారీని పోలీసులు సీజ్‌చేసి, లారీ డ్రైవర్, ఓనర్‌పై కేసు నమోదు చేశారు. సీఐ సైదులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. యంనంపేట్ చౌరస్తా వద్ద స్టేట్ విజిలెన్స్ పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా లారీని నిలిపి తనిఖీ చేశారు. లారీపత్రాలు పరిశీలించగా ఆ లారీ నెంబర్ ఒరిజినల్ నెంబర్ వేరే ఉంది. దీంతో లారీ డ్రైవర్ గౌతంను అదుపులోకి తీసుకోని ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్ తరలించి అప్పగించారు. ఈ మేరకు లారీ ఓనర్, డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, లారీని సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు.

పంటల పరిశీలన


పంటలను పరిశీలిస్తున్న ఏడీఏ

తాండూరు రూరల్ సెప్టెంబరు 28: బెల్కటూర్, ఐనెల్లి, గోపన్‌పల్లి గ్రామాల్లో తాండూరు ఏడీఏ రుద్రమూర్తి శనివారం రైతుల పొలాలను పరిశీలించారు. ఆయన వెంట రాజేశ్వర్‌రెడ్డి, కొమరయ్య, శివ, శ్రీను ఉన్నారు.

సంక్షిప్తంగా..

● **పెద్దేముల్:** మండలంలో ఓటరులిస్టు ఫైనల్‌జాబితా పూర్తయింది. ఫైనల్‌లిస్టును శనివారం మండలపరిషత్ కార్యాలయం, గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్లు 39,783 మందికాగా అందులో పురుషులు 20,407, స్త్రీలు 19,376 ఉన్నారు.

● **వికారాబాద్:** మద్గుల్ చిట్టంపల్లిలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మహావీర్ జనరల్ ఆస్పత్రి వైద్యుల సహకారంతో షాలేం మినిస్ట్రీస్ ఆవరణలో వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సంతోష, స్వర్ణలత పాల్గొన్నారు.

● **శామీర్‌పేట:** తూంకుంటలోని విశ్వవిశ్వాని ఇనిస్టిట్యూట్ ఆఫ్ సిస్టమ్స్ అండ్ మేనేజ్‌మెంట్(వీవీఐఎస్ఎం) పట్టాభిషేకోత్సవం-లక్ష్య2024ను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫ్లెక్సీ క్లౌడ్ సీఈవో అనూజా బషీర్ విచ్చేశారు.

● **పూడూరు:** దామగుండం నేవీ రాడర్ స్టేషన్ ఏర్పాటు చేసే ప్రాంతాన్ని ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, ఉద్యమకారుడు పాశం యాదగిరి శనివారం సందర్శించారు.

● **మర్పల్లి:** కొంత కాలంగా కల్కోడ గ్రామంలో ఫారెస్టు సమీపంలోని 199, 200 సర్వేనెంబరులో ఉన్న భూమి తమకు సంబంధించినదని కొంత మంది, ఫారెస్టుకు సంబంధించిందని ఫారెస్టు అధికారులు చెబుతుండటంతో ఉన్నతాధికారుల ఆదేశానుసారం శనివారం రెవెన్యూ, ఫారెస్టు అధికారులు సర్వే నిర్వహించారు.

● **కీసర:** కీసరలోని సహకార సంఘం కార్యాలయంలో శనివారం చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన రైతు మహా జనసభ నిర్వహించారు.

● **పూడూరు:** దామగుండం అటవీ ప్రాంతం కేసు విషయమై అటవీ పరిరక్ష జేఏసీ చైర్మన్ దేవినోనిగూడ వెంకటన్న హైకోర్టు న్యాయవాదులను కలిశారు. శనివారం జేఏసీ కో-ఆర్డినేటర్స్ లక్కం సత్యన్న, రామన్న మాదిగ, ఎరన్‌పల్లి శ్రీనివాస్ చర్చించారు.

● **పరిగి:** లక్ష్మీశ్రీనివాస బాంక్వెట్ హాల్‌లో మైండ్ పవర్‌పై 'విద్యార్థులు మానసిక సమస్యలు' అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ఎంఏ కరీం తగు సూచనలు చేశారు.

● **ధారూరు:** మోమిన్‌కలాన్, తరిగోపుల ఉన్నత పాఠశాలల్లో బాల్య వివాహాలు నిర్మూలిద్దామని శనివారం ఉపాధ్యాయులు, విద్యార్థులు, సాధన స్వచ్ఛంద సంస్థ బాధ్యుడు రాహుల్ ప్రతిజ్ఞ చేశారు.

● **పరిగి:** అసమంజసమైన రేషనలైజేషన్ ఉత్తర్వులను రద్దుచేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎ.రాములు డిమాండ్ చేశారు. పరిగి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.

● **పెద్దేముల్:** మండలంలోని రుద్రారం, నాగులపల్లి, గోపాల్‌పూర్ పాఠశాలలను మండల విద్యాధికారి పి.నర్సింగ్‌రావు సందర్శించి విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.

● **మర్పల్లి:** సంబంధం లేని విషయాలను అంటగట్టి లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు సురేశ్, నాయకులు రామేశ్వర్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పట్లూర్ గ్రామానికి చెందిన ఓ గుర్తు తెలియని మృతదేహం సంఘటనలో విచారణ నిమిత్తం ఇద్దరు వ్యక్తులను తీసుకువస్తే ఆవిషయంలో బీఆర్ఎస్ నాయకులు ఆందోళన ఎందుకు చెందుతున్నారని ప్రశ్నించారు.

● **యాలాల:** నాగసముందర్‌లో పంట పొలాలకు వెళ్లేందుకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శ్రీనివాస్. యు.బుగ్గప్ప, ఎంఎస్‌పీ జిల్లా నాయకుడు డి.మహేందర్ అన్నారు. రైతుల పంట పొలాలను శనివారం సందర్శించారు.

● **మేడ్చల్ టౌన్:** మేడ్చల్ ఆర్టీసీ డిపోకు చెందిన ఆర్టీసీ కార్మికులకు ప్రగతి చక్రాల పురస్కారంతో డిపో మేనేజర్ సుధాకర్ శనివారం సన్మానించారు.

● **మోమిన్‌పేట్:** మండల నూతన ఎంఈవో మల్లేశం మాజీ వార్డు సభ్యులు, యువకులు, ఉపాధ్యాయులను పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు.

● **కీసర:** బోగారం గ్రామానికి చెందిన రాంశెట్టి అశోక్ అనే రైతు ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబానికి మంజూరైన రూ.5లక్షల రైతు బీమా చెక్కును రైతు సంఘం మండల అధ్యక్షుడు పడమటి నర్సింహారెడ్డి శనివారం అందజేశారు.

● **కొడంగల్:** ఉమెన్ అండ్ ఆల్ కార్యక్రమంలో భాగంగా శనివారం కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు డెటా మోడలింగ్, డెటా విజువలైజేషన్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, స్కిల్ డెవలప్‌మెంట్‌పై 5 రోజుల శిక్షణను ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ రఫియాఖానమ్ తెలిపారు.

● **తాండూరు రూరల్:** జినుగుర్తి ఏకలవ్య ఫౌండేషన్ సహకారంతో శనివారం ఐనెల్లి రైతు వేదికలో శ్రీనందీశ్వర రైతు ఉత్పత్తిదారుల సంస్థమహాసభ సమావేశం సంఘంసభ్యులు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీసీసీబీ వైస్‌చైర్మన్ రవీందర్‌గౌడ్ హాజరయ్యారు.

● **పరిగి:** అర్బన్‌పార్కును ఏర్పాటు నేపథ్యంలో జాఫర్‌పల్లి శివారులోని అటవీ భూములను ఫారెస్ట్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ డాక్టర్ సునీత శనివారం పరిశీలించారు.

క్రైం కార్నర్

పెట్రోల్ బంక్‌లో నయా మోసం

● రూ.1500లకు 6 లీటర్లే ● ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

వికారాబాద్, సెప్టెంబరు 28: హైదరాబాద్ వెళ్దామని కుటుంబసభ్యులతో వెళుతున్న ఓయువకుడు కారులో రూ.1500పెట్రోల్ కొట్టించుకున్నాడు. కొద్ది దూరం వెళ్లినా పెట్రోల్ పోసుకున్నట్లు రీడింగ్ చూపించలేదు. 40 కిలోమీటర్ల దూరం వెళ్లినా ఫలితం లేకుండా పోయింది. దీంతో అనుమానం వచ్చిన యువకుడు మళ్లీ పెట్రోల్ పంపు వద్దకు వచ్చి ట్యాంకులో ఉన్న పెట్రోల్ మొత్తం బయటకు తీసి చూడగా అక్కడ పోయించుకున్న పెట్రోల్‌కు సగం కూడా లేకపోవడంతో అధికారులకు ఫిర్యాదు చేశాడు. అధికారులకు సమాచారం ఇచ్చిన స్పందించక పోవడంతో ఆయువకుడు ఆందోళన చేపట్టాడు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. తాండూరుకు చెందిన సందీప్ కుటుంబసభ్యులతో హైదరాబాద్ వెళుతూ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో ఉన్న కృష్ణవేణి స్కూల్ ముందు ఉన్న పెట్రోల్ పంపులో రూ.1500 పెట్రోల్ వేసుకోగా 13.86 లీటర్ల పెట్రోల్ వచ్చింది. అయితే పెట్రోల్ రిడింగ్ చూపించలేదు. వస్తుందే అనుకోని 40 కిలో మీటర్ల దూరం పోయిన ఫలితం లేకపోవడంతో తిరిగి పంపు వద్దకు వచ్చి యజమానులకు విషయాన్ని వివరించాడు. వారు స్పందించక పోవడంతో అధికారులకు ఫోన్ చేసి సమాచారం అందించాడు. వారు స్పందించకపోవడంతో పంపులోనే పెట్రోల్ మొత్తం ట్యాంకు నుంచి బయటకు తీసి చూస్తే కనీసం ఆరు లీటర్లు కూడా కనిపించకపోవడంతో సందీప్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు పెంట్రోల్ పంపుపై చర్యలు తీసుకోని వినియోగదారులకు జరిగే మోసాన్ని అరికట్టాలని కోరాడు.

వృద్ధురాలిపై హత్యాయత్నం, దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు

మూడుచింతలపల్లి, సెప్టెంబరు 28: జన్మదిన వేడుకల పేరుతో వృద్ధురాలిపై హత్యాయత్నం, దోపిడీ కేసును శామీర్‌పేట్ పోలీసులు ఛేదించారు. నిందితులతో పాటు బంగారు, వెండి ఆభరణాలు, బైక్‌లు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. డీసీపీ కోటిరెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడలో ఈనెల 23న జన్మదిన వేడుక పేరుతో వృద్ధురాలిపై హత్యాయత్నం, దోపిడి జరిగిన విషయం తెలిసిందే. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఐదు రోజుల వ్యవధిలోనే నింధితులను పట్టుకున్నారు. ఫలక్‌నూమ ప్రాంతానికి చెందిన వనరాసి నర్సింహ, లక్ష్మి దంపతులు. వీరికి ముగ్గురు కూతుళ్లు, కొడుకు ఉన్నాడు. దేశదిమ్మరులుగా సంచారం చేస్తూ యాసిడ్, ఫినాయిల్ అమ్ముకుంటూ జీవనం సాగిస్తూ నమ్మిన వారిని దోచుకోవడం ప్రవృత్తిగా జీవిస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 18వ తేదీన జగ్గంగూడకు వచ్చి తమకు ఉండడానికి ఇళ్లు కిరాయికి కావాలని చెవ్వ రాములమ్మను అడిగారు. ఆమె తన ఇంటి ముందున్న బంగారు స్వామి ఇంటిని కిరాయికి ఇప్పించింది. ఆమెతో నిందితులు చనువు పెంచుకుని ఆమెను నమ్మించి ఈనెల 23వ తేదీన తమ పిల్లల జన్మదిన రోజుల వేడుక పేరుతో ఇంటికి పిలిచారు. వృద్ధురాలికి మద్యం తాగించి ఆమెపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. వృద్ధురాలు స్పృహ తప్పి పడిపోగా ఆమె ఒంటిపై ఉన్న ఏడు తులాల బంగారం, 30తులాల వెండి ఆభరణాలతో పరారైయ్యారు. మేలుకున్న వృద్ధురాలు అరుపులు, కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు ఆమెను కాపాడి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వృద్ధురాలి కుటుంబీకులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీఐ శ్రీనాథ్ ఆధ్వర్యంలో 4 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాల ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానం, నమ్మదగిన సమాచారం మేరకు నిందితులు తూంకుంటలో ఉన్నారని తెలిసి పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించారు. ఈ మేరకు వారి వద్ద నుంచి ఏడు తులాల బంగారం, వెండి ఆభరణాలు, రెండు బైక్‌లు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని వారిని అరెస్ట్ చేశారు. నిందితుల పిల్లలను వసతిగృహంలో చేర్పిస్తామని, వారు పోలీసుల పర్యవేక్షణలో ఉంటారని తెలిపారు. కాగా ఈ నిందితులు ఇప్పటికే మహబూబ్‌నగర్, మెదక్ తదితర ప్రాంతాల్లో మొత్తం నాలుగు చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించిన సీఐ శ్రీనాథ్, డీఐ గంగాధర్, ఇన్‌స్పెక్టర్ నరసింహ, సిబ్బందిని డీసీపీ కోటిరెడ్డి అభినందించారు.

అనుమానంతో భార్యపై భర్త దాడి

● బాధితురాలు గర్భిణి ● నిందితుడి రిమాండ్

కొడంగల్, సెప్టెంబరు 28: అనుమానంతో భార్యపై భర్త కత్తితో దాడి చేశాడు. ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన శాంతప్ప, విజయలక్ష్మికి 2015లో వివాహమైంది. వారికి ఆరు సంవత్సరాల కుమారుడు, నాలుగు సంవత్సరాల కూతురు ఉన్నారు. విజయలక్ష్మి ప్రస్తుతం గర్భిణి. గత కొన్ని రోజులుగా భార్యపై అనుమానంతో శాంతప్ప తరచూ గొడవ పడుతున్నాడు. ఈ క్రమంలో ఈనెల 26వ తేదీన రాత్రి ఇంటి దగ్గర భార్యపై కత్తితో దాడిచేశాడు. తీవ్ర గాయాలపాలైన ఆమెను కుటుంబసభ్యులు తాండూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శాంతప్పను శనివారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. స్థానిక న్యాయాధికారి బాధితురాలి వాంగ్మూలం సేకరించినట్లు చెప్పారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

పరిగి, సెప్టెంబరు 28: పరిగి పట్టణంలో తాళం వేసిన ఓ ఇంట్లో చోరీ జరిగింది. మునిసిపల్ పరిధిలోని శ్రీనివాసహిల్స్‌కాలనీ నివాసముంటున్న బుగ్గారెడ్డి శుక్రవారం పనినిమిత్తం ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లాడు. తిరిగి వచ్చేసరికి ఇంటికి వేసిన తాళం విరగొట్టి ఉండటంతో లోపలికి వెళ్లి చూడగా అల్మారాలో దాచిన మూడున్నర తులాల బంగారం, 10తులాల వెండి, రూ.50వేల నగదు కనిపించలేదు. దీంతో బాధితుడు బుగ్గారెడ్డి శనివారం పరిగి పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అధికారుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 28: రెవెన్యూ అధికారుల విధులకు ఆటంకం కలిగించి, బెదిరింపులకు పాల్పడుతున్న నంగార భేరి లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ధరావత్ గణేష్‌నాయక్‌పై ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. సీఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎదులాబాద్ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్లు 1082, 1083, 1084, 1086, 1087, 1088లలోని 33 ఎకరాల భూదాన్ భూమిని ఓ రియల్ వ్యాపార సంస్థ చట్టవిరుద్ధంగా కొనుగోలు చేసిందని, వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని ధరావత్ గణేష్‌నాయక్ ఈనెల 18న తహసీల్దారుకు ఫిర్యాదు చేశాడు. మరుసటి రోజు 19న భూదాన్ భూములను పరిశీలించి పూర్తి నివేదిక సమర్పించాలని తహసీల్దార్, ఆర్ఐ, సర్వేయర్‌లను ఆదేశించడంతో వారు నివేదిక సిద్ధం చేసి తహసీల్దార్‌కు అందజేశారు. ఈ నెల 24న గణేష్‌నాయక్ తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి రియల్‌వ్యాపార సంస్థతో కుమ్మకై సమగ్ర విచారణ చేయలేదని ఆర్ఐ, సర్వేయర్‌ల విధులకు ఆటంకం కలిగించి బెదిరింపులకు పాల్పడి, తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తహసీల్దార్ డీఎస్ రజిని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గణేష్‌నాయక్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

రైలుకింద పడి వ్యక్తి ఆత్మహత్య

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 28: ఆర్థిక ఇబ్బందులతో రైలుకింద పడి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు, రైల్వేపోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధి రైల్వేస్టేషన్ సమీపంలో 214/68 మైలురాయి వద్ద శుక్రవారం అర్ధరాత్రి కాచిపేట్ నుంచి సికింద్రాబాద్ వైపు వస్తున్న దానాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలుకింద పడి ఓవ్యక్తి(47) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వేపోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలించగా కర్నాటక, బీదర్ జిల్లా, మెట్పల్లికి చెందిన జగన్నాథంగా గుర్తించారు. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాల కారణంగా జగన్నాథం ఆత్మహత్యకు పాల్పడినట్లు రైల్వేపోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, ఐదుగురు పిల్లలు ఉన్నారని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

ట్యాంకర్ నుంచి అక్రమంగా పెట్రోల్ తీస్తున్న వ్యక్తిపై కేసు

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 28: ట్యాంకర్ నుంచి పెట్రోల్ అక్రమంగా తీస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ సైదులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కల్వకుర్తికి చెందిన ట్యాంకర్ డ్రైవర్ రాములు అవుషాపూర్ బీపీసీఎల్ పెట్రోల్ బంక్ వెనుకాల ట్యాంకర్‌లో నుంచి డ్రైవర్ 40లీటర్ల పెట్రోల్ తీస్తుండగా పోలీసులు పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. ఈ మమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

176 గ్రాముల గంజాయి పట్టివేత

వికారాబాద్, సెప్టెంబరు 28: ఎండు గంజాయి అమ్ముతున్నారని విశ్వసనీయమైన సమాచారం మేరకు ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్, ఎక్సైజ్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడిలో ఓ వ్యక్తి వద్ద 176 గ్రాముల గంజాయి పట్టుబడింది. దీంతో అతన్ని అరెస్ట్ చేసినట్లు సీఐలు శ్రీనివాస్, రాఘవీణాలు తెలిపారు. జిల్లా అధికారి విజయభాస్కర్ ఆదేశాల మేరకు శనివారం రైల్వే హాస్పిటల్ పరిసరాల్లో తనిఖీలు నిర్వహించారు. కర్ణాటకకు చెందిన వజీద్ అనుమానాస్పదంగా కనిపించగా సోదాలు చేశారు. అతడి వద్ద 176 గ్రాముల ఎండు గంజాయి ఉండటంతో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు అతడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ ప్రేమ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాస్, సిబ్బంది విష్ణువర్ధన్‌రెడ్డి, హన్మంతు, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.